# అభిషిక్తుడు

మెస్సీయా, అభిషిక్తుడు, (తలపై) తైలము పోయబడినవాడు. కీషు కుమారుడైన సౌలు ఈ విధంగా మెస్సీయా అయ్యాడు (1 సమూ. 10:1). అలాగే, దావీదు కూడా మెస్సీయా అయ్యాడు: "సమూయేలు తైలపు కొమ్మును తీసి వాని సహోదరుల యెదుట వానికి అభిషేకము చేసెను" (1 సమూ. 16:13). ఒకని రాజుగా నియమించే మామూలైన పద్ధతి తైలముతో అభిషేకించడం.

దేవుడు సొంత కుమారునికే మెస్సీయా అనే భావనను ప్రత్యేకమైన కార్యముగా నిలువజేశాడు ప్రభువైన యేసును వర్ణించడానికి ఆయన వినియోగించిన బిరుదులలో ఒకటి మెస్సీయా, ఆయన "అభిషిక్తుడు" (కీర్తన. 2:2). దానియేలు ప్రభువును రాచరికపు వ్యక్తిగా "అభిషిక్తుడగు అధిపతి" అని చిత్రించాడు (దానియేలు 9:25).

*Mashiah* అనే హెబ్రీ పదం "మెస్సీయా" అని తెలుగులోనికి వచ్చింది; దీనికి గ్రీకు సమము, *Christos*, అది "క్రీస్తు"గా మారింది. ప్రభువైన యేసుతో బావి వద్ద మాట్లాడిన సమరయ స్త్రీ, ఎలాగో మొత్తానికి మెస్సీయాగా దైవమే లోకానికి అవతరిస్తాడని ఎరిగింది. "క్రీస్తనబడిన మెస్సీయా వచ్చునని నేనెరుగుదును" అని ఆమె చెప్పింది (యోహాను 4:25).

ఈ లోకానికి అవతరించుటలో దైవము అభిషిక్తుడు, మెస్సీయా అనే బిరుదును ధరిస్తాడని యోహాను శిష్యులలో ఒకడైయుండిన అంద్రెయ కూడా ఎరుగును. "మేము మెస్సీయాను కనుగొంటిమి" అని అతడు పేతురుతో చెప్పినప్పుడు అతని స్వరంలోనుండి లోతైన భావన (ఫీలింగ్) ఉండి ఉండాలి (యోహాను 1:41).

"నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు" అని పేతురు తరువాత ఒప్పుకున్నాడు (మత్తయి 16:16). నజరేయుడే దేవుని అభిషిక్తుడగు కుమారుడనే వాస్తవం మీద సంఘం స్థాపించబడడం దేవుని జ్ఞానంలో సంకల్పించబడిందని ప్రకటిస్తూ, పేతురు యొక్క విశ్వాసాన్ని ఆయన శ్లాఘించాడు. ఏదియేలాగున్నా, అలంకారికంగా మాట్లాడితే, పేతురు తన ఒప్పుకోలును చేసేటప్పుడు, యేసు మెస్సీయా, అభిషిక్తుడు కాదు. ఆయన మరణమును సమాధిని ఓడించి, మహిమలోనికి ఆరోహణమైన తరువాతనే ఆయన దేవునిచేత అభిషేకింపబడ్డాడు. ఆయన ఆరోహణుడైన పది దినాలకు, పట్టాభిషేకం చేయబడడానికి యేసు దేవుని సింహాసనం ఎదుటికి వెళ్లాడు. అలంకారంగా మాట్లాడాలంటే, తన తండ్రి ఆయన తలమీద అభిషేక తైలమును పోశాడనవచ్చు. తండ్రి అలా చేసినప్పుడు యేసును ఆయన "దేవా" అని సంబోధించాడు:

> దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచును నీ రాజదండము న్యాయార్థమైన దండము. నీవు నీతిని ప్రేమించి భక్తిహీనతను ద్వేషించుచున్నావు కావున దేవుడు నీ దేవుడే చెలికాండ్రకంటె హెచ్చుగునట్లుగా నిన్ను ఆనందతైలముతో అభిషేకించి యున్నాడు (కీర్తన. 45:6, 7).

ప్రభువు దినమున జరిగిన ఆ చారిత్రక సమయం మొదలు (క్రీ.శ. 30, మే 26 కావచ్చు), ఆయన రాజులకు రాజుగాను ప్రభువులకు ప్రభువుగాను (1 తిమోతి 6:15), అధికార పూర్వకంగా అభిషేకించబడ్డ అభిషిక్తుడు.

## యేసును చూచుట

ఒక సువార్తికుడు మనుష్యులు రాసిన పుస్తకాలచేత ఆకర్షితుడై, తత్వశాస్త్రంమీద పాండిత్యంతో కూడిన ప్రసంగాలు చేస్తున్నాడు. ఒక ఆదివారం రోజున, " –అయ్యా, మేము యేసును చూడగోరుచున్నాం" యోహాను 12:21 అనే ఒక నోట్స్‌ను అతడు కనుగొన్నాడు. తక్షణమే ఆ సువార్తికుడు తన తప్పును గమనించి, కాలానికి, నిత్యత్వానికి కేంద్ర రూపమైయున్న ఆయనను గూర్చిన సమాచారం కొరకు అతడు బైబిలుకు తిరిగి వచ్చాడు. ప్రభువైన యేసు యొక్క గుణాతిశయములను కొన్ని ఆదివారాలు అతడు చూపిన తరువాత, "శిష్యులు ప్రభువును చూచి సంతోషించిరి" (యోహాను 20:20) అనే మరొక నోట్సును అతడు కనుగొన్నాడు.

"మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత" చెరపట్టుకొని పోబడ కుండాలని లేఖనాలు క్రైస్తవులను హెచ్చరించాయి (కొలస్సీ. 2:8). ప్రసంగ వేదిక క్రీస్తులేని ఖాళీదై ఎలా ఉండగలదో, అలాగే క్రైస్తవుని జీవితం కూడా ఉండగలదు. ఆ శిష్యునితో కలిసియుండడాన్ని బట్టి, క్రైస్తవేతరులు క్రీస్తును గూర్చి ఆలోచించునట్టు ప్రతి శిష్యునియొక్క గాఢమైన కోర్కె, ఆలోచన, సంభాషణ, క్రియయైయుండాలి.

(కళాశాల) కాలేజీ విద్యలేని పామరులిద్దరిని, వారు నడుచుకున్న పద్ధతిని చూచిన యితరులు "వారు యేసుతోకూడా ఉండినవారని గుర్తెరిగిరి" అని అపొ. 4:13 చెప్పుతుంది. మనమందరం తప్పిపోతున్నాం కాని, "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే" (ఫిలిప్పీ. 1:21); "ఇకను జీవించువాడను నేను కాదు, క్రీస్తే నా యందు జీవించుచున్నాడు" అని ప్రతి క్రైస్తవుడును చెప్పగల వాడైయుండాలి (గలతీ. 2:20).